ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, మే 18, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## దేశానికి సమస్య వస్తే భాగ్యనగరం ముందుండాలి

**పాక్ కవ్వింపును దీటుగా తిప్పికొట్టిన భారత సైనికులు ఆపరేషన్ సిందూర్**

**శాంపిల్ మాత్రమే భారత్ తీరు ఎప్పుడూ భిన్నత్వంలో ఏకత్వమే.. తిరంగా ర్యాలీలో వక్తల ఉద్ఘాటన**

హైదరాబాద్: పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత సైనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని భారత సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్‌పై బీజేపీ ఆధ్వర్యంలో శనివారం తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీ ప్రారంభం కావడానికి ముందు, అక్కడకు భారీగా చేరుకున్న యువత, విద్యార్థులు, ఆర్మీ రిటైర్ అధికారులు, మహిళలు బీజేపీ శ్రేణుల మధ్య ఉత్సాహం కనిపించింది. బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ విద్యా సాగర్ రావు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు భారత సైనికులు ధీటుగా సమాధానం చెప్పారని అన్నారు. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి మన సైన్యం దెబ్బ ఏంటో చూపించి పాకిస్తాన్ తోక వంకర చేసిందని అన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఇది జస్ట్ శాంపిల్ మాత్రమేనని అన్నారు. ఈ యుద్ధంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఆయుధాలను ఉపయోగించామని, సైన్యంలో మన

(మిగతా 2వ పేజీలో)

## రేవంత్ దార్శనికత అద్భుతం

**ఆర్థిక నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ప్రశంస**

**తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో చేరాలని ఆహ్వానించిన సిఎం**



హైదరాబాద్: ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై వారిద్దరూ చర్చించారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యల గురించి సిఎం రేవంత్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్ విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు తమ అనుభవాలను పంచుకోవాలని సిఎం కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి ఆయన సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్‌జెండర్ల నియామకం, ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న

(మిగతా 2వ పేజీలో)

## అందాల భామల ఆటవిడుపు



**మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే 109 దేశాల ప్రపంచ సుందరీమణులు ఈరోజు(శనివారం, మే 17వ తేదీ) ఉదయం నుండి మధ్యాహ్నం వరకు హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. వీరిని పలు విభాగాలుగా విభజించి మొత్తం పది స్పోర్ట్స్ ఈవెంట్లను నిర్వహించారు.**



## గూఢచర్యం ఆరోపణలపై మహిళా యూట్యూబర్ అరెస్ట్



## భారత్-పాక్ మధ్య అణు యుద్ధం ఆపేశా..

**కాల్పుల విరమణకు నేనే స్వయంగా చొరవ తీసుకున్నా**

**నా అతిపెద్ద విజయాల్లో ఒకటి ట్రంప్ నోట మళ్లీ అదేమాట**

## ఉద్యోగుల సమస్యలపై బిఆర్ఎస్ సమరశంఖం

**రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పకడ్బందీ కార్యాచరణ**


**ఉద్యోగ సంఘాల మాజీ నేతలు, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కెటిఆర్, హరీశ్‌రావు సమావేశం**



హైదరాబాద్ : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నిర్ణయం తీసుకుంది. ప్ర ధాన ప్రతిపక్షంగా, లక్షల మంది ఉ ద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల కు గురిచేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని బిఆర్ఎస్ పేర్కొంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హ రీష్‌రావు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘా ల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలతో శనివారం హరీష్‌రావు నివాసంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల

(మిగతా 2వ పేజీలో)


ఏకాదశ దినకర్మ



జననం: 12.02.1947

మరణం : 08.05.2025

కీ॥శే॥ శ్రీ బండారి రాజిరెడ్డి గారు

ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసన సభ్యులు | మాజీ టీటీడీ బోర్డు మెంబర్ | కాప్రా మాజీ మున్సిపల్ చైర్మన్

ప్రజల హృదయాలలో మీరు చెరగని ముద్రవేశారు. మీరు మా హృదయాలలో ఎప్పటికీ చిరంజీవి అయ్యారు. ప్రజాసేవలో ప్రజా అభివృద్ధికి మీ సిద్ధాంతాలే మాకు మార్గదర్శకాలు. మీరు మా నుండి దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ....

అమ్మ - నాన్న : కీ॥శే॥ బండారి జంగారెడ్డి- లక్ష్మమ్మ

కుమారులు-కోడళ్ళు : బండారి జగదీశ్వర్ రెడ్డి- రజిత, బండారి జగన్మోహన్ రెడ్డి-కీర్తి

మనుమలు-మనుమరాలు : ఆర్యన్ రెడ్డి, మాన్య, సాష,

కూతుళ్ళు-అల్లుళ్ళు : జక్కుల వసంత- ఐలారెడ్డి, సిహెచ్. వనితా రాణి- కీ॥శే॥ వెంకట్ నరసింహా రెడ్డి

మనుమలు: తరుణ్ రెడ్డి ,తనయ్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, నిషిత్ రెడ్డి

భార్య : వరమ్మ

తమ్ముళ్ళు : బండారి నరసింహారెడ్డి, కీ॥శే॥ బండారి బుచ్చిరెడ్డి, బండారి నీలంరెడ్డి,బండారి వెంకట్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి (ఉప్పల్ - ఎమ్మెల్యే)

చెల్లెళ్లు -బావలు : ఎం. భారతి-కీ॥శే॥ఎం.బాల్‌రెడ్డి, ఎస్. సుశీల -ఎస్.లక్ష్మారెడ్డి, ఎస్.అనురాధ -ఎస్.లక్ష్మీనారాయణరెడ్డి

మరియు బండారి కుటుంబ సభ్యులు

కార్యస్థలం: తేది:18.05.2025, ఆదివారం రోజున మధ్యాహ్నం 12గం.లకు

స్థలం: బండారి వ్యవసాయ క్షేత్రం, చీర్యాల గ్రామం, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

SLMI INFRA PROJECTS PVT. LTD. Above ICICI Bank, Begumpet

ARYAN CONSTRUCTION ECIL 'X' Roads, Kushaiguda

# కోటి మంది స్త్రీలను కోటీశ్వరుల్ని చేస్తాం

**అదే మా ప్రభుత్వ లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి**

**ఆడబిడ్డల ఆత్మగౌరవంతోనే రాష్ట్రం పురోగతి**

**మహిళా శక్తిని కాంగ్రెస్ ఎన్నడూ తక్కువ అంచనా వేయదు..**

**మహిళలకు వేయి మెగావాట్ల సోలార్ యూనిట్ల బాధ్యతలు**

**అర్బన్ మహిళలను ఎస్‌హెచ్‌జీల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్..**

**'వి హబ్'విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్‌లో ముఖ్యమంత్రి వెల్లడి**



హైదరాబాద్ : ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. ఆర్థిక క్రమశిక్షణ తెలంగాణ ఆడబిడ్డల సొంతమని, రూపాయి కూడా ఎగవేయకుండా వడ్డీతో సహా అప్పులు చెల్లిస్తున్నారని కితాబునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘా(ఎస్‌హెచ్‌జీ)ల్లో సభ్యుల సంఖ్య కోటికి పెరగాల్సిన అవసరముందని, పట్టణ ప్రాంత మహిళలను వాటిలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 'వి హబ్'(విమెన్ ఆంట్రప్రెన్యూర్స్ హబ్) చేపట్టిన 'విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్', 'గ్రాస్‌రూట్ యూత్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్'ను శనివారం రేవంత్‌రెడ్డి ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. 'ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. ఇప్పటికే వేయి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను మహిళలకు అప్పగించాం. సమర్థవంతంగా నిర్వహిస్తే మరో వేయి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నాం'అని సీఎం ప్రకటించారు.

'మహిళా శక్తిని కాంగ్రెస్ ఎన్నడూ తక్కువగా అంచనా వేయలేదు. మహిళా శక్తికి చేయూత ఇచ్చేందుకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాం, అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలు అప్పగించాం, విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టడం, పెట్రోలు బంకులు, సోలార్ విద్యుత్ తదితరాల వ్యాపారాలు అప్పగించాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాల్లో మహిళలను ప్రోత్సాహిస్తూ, శిల్పారామంలో ఎస్‌హెచ్‌జీల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించాం'అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### గ్రామీణ ప్రాంతాల్లోనూ వి హబ్

'వి హబ్ గత ఏడేళ్లుగా మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత కోసం వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వి హబ్ కార్యకలాపాలు సాగుతున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరా మిషన్ మహిళా శక్తి %–%2025'విధానానికి అనుగుణంగా 'విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్'ను వి హబ్ తెచ్చింది. దీనిద్వారా మహిళలు ఉద్యోగ కల్పన, సంపద సృష్టి, కొత్త తరం పారిశ్రామికవేత్తలకు ప్రేరణ దిశగా అడుగులు వేస్తున్నారు. వి హబ్ ద్వారా త్వరలో జిల్లాల్లో 'విమెన్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్', 'స్కిల్ డెవలప్‌మెంట్, మినీ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌లు ఏర్పాటవుతాయి. పెద్దపల్లి, పరకాల, నల్లగొండ, వికారాబాద్‌లో త్వరలో ఈ సెంటర్లు ప్రారంభమవుతాయి. వీటిలో మహిళలకు స్థానికంగా నైపుణ్య శిక్షణ, ఉత్పత్తి సదుపాయాలు, మార్కెట్‌తో అనుసంధానం వంటి అనేక వసతులు సమకూరుతాయి'అని రేవంత్ చెప్పారు. కార్యక్రమంలో ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ శర్మ, వి హబ్ సీఈఓ సీత పల్లచొల్లా, అసోసియేట్ డైరక్టర్ ఊహ సజ్జా తదితరులు పాల్గొన్నారు.

### 17 అవగాహన ఒప్పందాలు

విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ ప్రారంభం సందర్భంగా వి హబ్ 17 కీలకమైన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (హైదరాబాద్), ట్రిపుల్ ఐటీ బాసర, గీతమ్ యూనివర్సిటీ, గోదావరి, పెద్దపల్లి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు, తారా డిగ్రీ కాలేజీ (సంగారెడ్డి), మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ, అగ్రి హబ్, హెచ్‌పీ ఇండియా సేల్స్, హైసియా, ఐకోనియా, టీఆర్‌డీ స్టూడియోస్, 1ఎం1ఎంబీ, నిర్మాణ్ ఫౌండేషన్ వంటి సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల జాబితాలో ఉన్నాయి. 'విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్'కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, వరల్డ్ బ్యాంక్ సహకారంతో నడుస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే రెండేళ్లలో తెలంగాణలోని 140 మంది మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలు వ్యాపార అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. 'గ్రాస్ రూట్ యూత్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్'ద్వారా గ్రామీణ యువతలో సృజనాత్మకత, సార్టప్ దృక్పథాన్ని పెంపొందిస్తారు. 6 వేలమందికి పైగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# గూఢచర్యం ఆరోపణలపై మహిళా యూట్యూబర్ అరెస్ట్

**ఐఎస్ఐ అధికారులతో జ్యోతికి సంబంధాలు**

**వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్‌లో దేశ సున్నిత సమాచారం చేరవేత**

**పలుమార్లు పాకిస్తాన్‌లో పర్యటన**

**పాక్ హైకమిషన్ మాజీ ఉద్యోగితో సంబంధాలు**



చండీగఢ్: హరియాణాకు చెందిన ప్రముఖ మహిళా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్‌కు అనుకూలంగా గూఢచర్యానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పోలీసులు అరెస్ట్‌చేశారు. పాకిస్తాన్ సైనిక నిఘా సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐఎస్ఐ)కు భారతదేశానికి సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని చేరవేశారని జ్యోతిపై పోలీసులు అధికార రహస్యాల చట్టం, భారతీయ న్యాయ సంహిత చట్టాల కింద కేసు నమోదుచేశారు. శుక్రవారం ఆమెను హరియాణాలోని హిస్సార్‌లోని న్యూ అగ్రసేన్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో అరెస్ట్‌చేశారు. స్థానిక కోర్టులో ప్రవేశపెట్టగా జ్యోతిని ఐదు రోజులపాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ జడ్జీ ఉత్తర్వులు జారీచేశారు. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌లోని ఒక ఉద్యోగితో జ్యోతి రహస్య సమాచారాన్ని పంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ పాకిస్తానీ అధికారిని మే 13వ తేదీన కేంద్ర ప్రభుత్వం తక్షణం భారత్‌ను వీడాలని ఆదేశించడం తెల్సిందే. పంజాబ్ పోలీసుల దర్యాప్తులో జ్యోతి విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. పాకిస్తానీ అధికారితో కలిసి గూఢచర్యం కేసులో పంజాబ్ పోలీసులు ఇప్పటికే ఒక మహిళ సహా ఇద్దరిని అరెస్ట్ చేయడం తెల్సిందే.

### ఎవరీ జ్యోతి?

హిస్సార్‌కు చెందిన జ్యోతి 'ట్రావెల్ విత్ జో'పేరిట ఒక యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నారు. ఈ ఛానెల్‌కు 3.77 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ట్రావెల్ బ్లాగర్‌గా ఉంటూ దేశంలోని పలు ప్రాంతాలను పర్యటిస్తూ ఎన్నో వీడియోలు తీసి పోస్ట్‌చేశారు. ఈమె ట్రావెల్‌విత్‌జో1 ఇన్‌స్టా గ్రామ్ ఖాతాకు 1,32,000 మంది ఫాలోవర్లు ఉన్నారు. చైనా, పాకిస్తాన్, ఇండోనేసియాల్లోనూ వీడియోలు తీసింది. మే 16న జ్యోతిపై సివిల్ లైన్స్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం జ్యోతి రెండేళ్ల క్రితం పాకిస్తాన్ వీసా కోసం ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌కు వెళ్లింది. అక్కడ ఎహ్సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డ్యానిష్ తో ఈమెకు పరిచయం ఏర్పడింది. తర్వాత వీసా లభించాక మూడు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. ఆ సమయంలో డ్యానిష్ ఆదేశానుసారం అలీ అహ్వాన్ అనే వ్యక్తి ఈమెకు పాక్‌లో బస, రవాణా ఏర్పాట్లుచేశాడు. పాకిస్తాన్‌లో పర్యటించిన కాలంలో జ్యోతి అక్కడి ఐఎస్ఐ అధికారులను కలిసింది. షకీర్, రాణా షహ్‌బాజ్‌లతో పరిచయం పెంచుకుంది. షహ్‌బాజ్ ఫోన్‌నంబర్‌ను ఎవరూ గుర్తుపట్టకుండా తన స్మార్ట్‌ఫోన్‌లో జాట్ రంధావా అనే వేరే పేరుతో సేవ్‌చేసింది. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాప్ యాప్‌లలో మాత్రమే వివరాలు పంపించేది. ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌కు తరచూ వెళ్తూ అక్కడ డ్యానిష్‌ను ఎక్కువగా కలిసేది. అతని ద్వారా పాకిస్తానీ నిఘా బృందాలతో సంప్రతింపులు జరిపి భారత్‌కు చెందిన సున్నిత సమాచారాన్ని చేరవేసేది. డ్యానిష్ తో ఈమెకు శారీరక సంబంధం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరూ కలిసి ఇండోనేసియాలోని బాలీ ద్వీపానికీ వెళ్లొచ్చారు. ఇటీవల పాకిస్తాన్ అనుకూల వీడియోలు తీసి పోస్ట్‌చేసింది. పాక్‌లో కతాస్ రాజ్ టెంపుల్‌సహా పలు హిందూ ఆలయాల్లో వీడియోలు తీసి పాకిస్తాన్ పట్ల ఇండియన్లలో మంచి అభిప్రాయం పెరిగేందుకు ప్రయత్నించింది.

# భారత్-పాక్ మధ్య అణు యుద్ధం ఆపేశా..

**కాల్పుల విరమణకు నేనే స్వయంగా చొరవ తీసుకున్నా**

**నా అతిపెద్ద విజయాల్లో ఒకటి ట్రంప్ నోట మళ్లీ అదేమాట**



వాషింగ్టన్: భారత్–పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ కోసం తానే చొరవ తీసుకున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి చెప్పుకొచ్చారు. ఆ క్రెడిట్ తనకే దక్కాలని పేర్కొన్నారు. ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చి, ఉద్రిక్తతలు ఆగిపోవడం ఇప్పటిదాకా తాను సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటి అని వ్యాఖ్యానించారు. ఆయన శుక్రవారం ఫాక్స్ న్యూస్ సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. తన జోక్యం వల్లే పాకిస్తాన్‌పై ఇండియా సైనిక చర్య నిలిచిపోయిందని వెల్లడించారు. ఇరు దేశాల మధ్య అణుయుద్ధాన్ని నివారించానని తెలిపారు. రెండు బలమైన దేశాలైన భారత్%–%పాక్ మధ్య మొదలైన ఘర్షణలు అతి తక్కువ సమయంలోనే అణుయుద్ధానికి దారితీసే పరిస్థితి ఏర్పడిందని, తాను కల్పించుకోవడంతో అది ఆగిపోయిందని వివరించారు. అయితే, పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ వెనుక ట్రంప్ ప్రమేయం ఎంతమాత్రం లేదని భారత్ ఇప్పటికే తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. మూడో పక్షం జోక్యాన్ని తాము అంగీకరించే ప్రసక్తే లేదని భారత్ వెల్లడించింది. అయినప్పటికీ ట్రంప్ తన నోటి దురుసు తగ్గించుకోకపోవడం గమనార్హం. భారత్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పినప్పటికీ ఈ అంశాన్ని పదేపదే ప్రస్తావించడం ద్వారా ఆయన ఏం సాధించదల్చుకున్నారో అర్థం కావడం లేదని నిపుణులు అంటున్నారు.

### టారిఫ్‌ల రద్దుకు ఇండియా సంసిద్ధత

భారత్, పాక్ నడుమ ఉద్రిక్తతలు నివారించి, శాంతిని నెలకొల్పడానికి వాణిజ్యాన్ని ఆయుధంగా వాడుకున్నానని డొనాల్డ్ ట్రంప్ తెలియజేశారు. అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లను 100 శాతం రద్దు చేయడానికి ఇండియా సంసిద్ధత వ్యక్తం చేసిందని పునరుద్ఘాటించారు. అమెరికా%–%ఇండియా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలోనే కుదరడం ఖాయమని తెలిపారు. అయితే, ఈ ఒప్పందం కోసం తాను తొందరపడడంలేదన్నారు. తమతో వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని ఇప్పుడు ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని చెప్పారు. ఇప్పటిదాకా 150 దేశాలు ఇలాంటి ఒప్పందం కోసం ముందుకొచ్చాయన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం ఇండియా అంటూ ట్రంప్ మరోసారి విమర్శించారు. వ్యాపారాలు చేయడం అసాధ్యం అనే పరిస్థితులు ఇండియాలో సృష్టించారని తప్పుపట్టారు. కానీ, అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లు పూర్తిగా రద్దు చేయడానికి ఇండియా సుముఖంగా ఉందని వివరించారు. కేవలం అమెరికా కోసం ఇండియా ఈ మేలు చేయడానికి సిద్ధపడిందని అన్నారు.

# దేశానికి సమస్య వస్తే భాగ్యనగరం ముందుండాలి

ఆయుధాలతో నిండిపోయిందని తెలిపారు. టెర్రరిస్టులు ఎప్పుడైతే దాడి చేశారో అప్పటికే మన సైన్యం మొత్తం మన ఆయుధాల వాడకంపై పూర్తి పట్టు తెచ్చుకుందని తెలిపారు. ఈ యుద్ధంలో ఆకాష్ క్షిపణిని వాడారని వివరించారు. వాళ్ళ ప్రతి చర్యలను మనం ధ్వంసం చేయగలిగామని, మన దగ్గర చాలా గొప్ప ఆయుధాలు, క్షిపణులు ఉన్నాయని తెలిపారు. భారతదేశానికి ఏదైనా సమస్య వస్తే భాగ్యనగరం ముందుండాలని కిషన్ రెడ్డి కోరారు.

### హైదరాబాద్ ఉగ్రవాదులకు అడ్డాగా మారింది: విద్యాసాగర్‌రావు

ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ విద్యా సాగర్ రావు పాల్గొనడంతో అక్కడి వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. ఈ ర్యాలీ భారత్ మతాకి జై నినాదాలతో మార్మోగుతూ ట్యాంక్ బండ్ పరిసరాలను మరింత ఉత్సాహంగా మార్చింది. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ హైదరాబాద్ ఉగ్రవాదులకు అడ్డగా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని రాజకీయ శక్తులు వారికి ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రంగా రెచ్చిపోతున్న ఉగ్రవాదులకు ముగింపు పలకాలని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వీరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జేజేలు కొట్టాలన్నారు. ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువుగా ఉన్న ఇండియా, ఇప్పటికీ ఏ దేశంపై యుద్ధానికి కాలు దువ్వలేదన్నారు. మన దేశాన్ని కాపాడుకోవడానికి మాత్రమే ఎదురు దాడి చేసినట్లు పాకిస్థాన్‌పై దాడి గురించి ప్రస్తావించారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యూహంతో వ్యవహరించారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఇండియా ఉందని పేర్కొన్నారు. ఈ ర్యాలీ సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని ఫ్లాప్ చేయాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తిరంగ్ ర్యాలీలో జరిగిన తోపులాటపై కూడా స్పందించారు. తోపులాటలో మందకృష్ణ మాదిగ కాలికి గాయం కావడంతో ఆయనను వెంటనే ర్యాలీ నుంచి ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# రేవంత్ దార్శనికత అద్భుతం

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.



# ఉద్యోగుల సమస్యలపై బిఆర్ఎస్ సమరశంఖం

పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పకడ్బందీ కార్యాచరణ రూపొందించేందుకు చర్చలు జరిగాయి. గత 18 నెలల్లో రాష్ట్ర ప్రభు త్వం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అధికారంలోకి రాకముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభు త్వం నెరవేర్చకపోవడం, డి. ఎ బకాయిలు, పిఆర్‌సి వంటి ప్రధాన డిమాండ్లను పట్టించుకోకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కూడా సకాలంలో అందించకుండా సతాయించడం, ప్రశ్నించేందుకు ప్రయత్నం చేస్తు న్న ఉద్యోగుల పైన వివిధ రకాలుగా ఒత్తిడి తేవడం వంటి అంశాలను పార్టీలోని మాజీ ఉద్యోగ సంఘాల నాయకులు, ఈ సమావేశానికి హాజరైన ఇతర నాయకులు కెటిఆర్, హరీష్ రావుల దృష్టికి తీసుకువెళ్లారు. రిటైర్డ్ ఉద్యోగులు, వృద్ధాప్యంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి పడుతున్న ఇబ్బందులపై నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కులు, ఆకాంక్షల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం నెలకొన్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నిలవాల్సిన అవసరాన్ని పార్టీ నాయకత్వం గుర్తించింది. ఈ సందర్భంగా కెటిఆర్, హరీష్ రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ఎల్లవేళలా ఉద్యోగుల ఆకాంక్షలు, హక్కుల పట్ల సానుభూతితో ఉంటుందని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షంగా, రాష్ట్ర ప్రభుత్వం లక్షల మంది ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తుంటే వారికి అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సమావేశం అనంతరం, ఉద్యోగుల ఆకాంక్షల సాధన కోసం స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇందు లో భాగంగా, ప్రస్తుతం ఉద్యోగ సంఘాలకు నాయకత్వం వహిస్తున్న నేతలకు మద్దతుగా నిలవాలని, పార్టీలో ఉన్న ఉద్యోగ సంఘాల మాజీ నా యకులు, గతంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రిటైర్డ్ నేతలను ఈ కార్యక్రమంలో కలుపుకోవాలని పార్టీ నాయకులు సూచించారు. ప్రధాన ప్రతిపక్షంగా, ఉద్యోగులకు అండగా ఉంటూ, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సహకరిస్తామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# మంత్రి శ్రీధర్‌బాబుపై నమోదైన కేసు కొట్టివేత



హైదరాబాద్: కాళేశ్వరం భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టేసింది. 2017లో పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీధర్‌బాబు సహా 13 మందిపై నమోదైన కేసులను నాంపల్లి కోర్టు కొట్టేసింది. శాంతియుతంగా ఆందోళన చేసినప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఐపీసీ 147, 353, 427 రెడ్ విత్ 149 సెక్షన్ల కింద కేసులు పెట్టిందని శ్రీధర్ బాబు తరపు అడ్వకేట్ వాదించారు. వాదనలకు ఏకీభవించి నాంపల్లి కోర్టు.. కేసు కొట్టివేసింది.



## పద్మా రెడ్డికి నివాళులర్పించిన - ఈటల రాజేందర్

నాచారం, మే 17 ( వార్త మిర్రర్ )

నాచారం డివిజన్ లో బీజేపీ సీనియర్ నాయకులు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు దివంగత అంపాలా పద్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, సీనియర్ నాయకులు వై సత్యనారాయణ రావు, రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, భూపతి యాదవ్, అంజి మాదిగ, ఉదయ్ కిరణ్ రెడ్డి, రవికాంత్,ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, దయ గౌడ్, కిరణ్ కుమార్, సాయి గౌడ్, ప్రవీణ్ కుమార్, శ్రీమూర్తి నాగరాజు, కృష్ణా గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.



## నాచారంలో బండారి రాజిరెడ్డికి ఘన నివాళి

నాచారం, మే 17 ( వార్త మిర్రర్ )

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు బండారి రాజిరెడ్డికి నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. రాజకీయంగా నాకు ఓనమాలు నేర్పింది బండారి రాజిరెడ్డి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు సాయి జెన్ శేఖర్. నిజాయితీకి నిలువుటద్దం బండారి రాజిరెడ్డి అంటూ గుర్తు చేసుకుంటూ వారిని స్మరించటం జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బండారి రాజారెడ్డి చూపిన బాటలోనే నడుస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిజాయితీ గల పాలనా అందిస్తానని తెలియజేశారు. రాజకీయ నాయకులు ఎందరో పుడతారు పోతారు కానీ రాజి రెడ్డి గారి జననం ఒక చరిత్ర మరణం కూడా చరిత్రని అని పలువురు కొనియాడారు. రాష్ట్ర చరిత్రలోనే ఏ నాయకునికి ఇంత పెద్ద ఎత్తున సంతాప సభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని గత వారం రోజులుగా ప్రతిరోజు రెండు మూడు కాలనీలలో సంతాప సభలు ఏర్పాటు చేయడం రాజిరెడ్డికే దక్కిందన్నారు.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మరో పథకం అమలుకు సిద్ధం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దోడ శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు సర్వ సిద్ధం గత పాలకుల పాలనలో గిరిజన రైతుల పట్ల చిన్న చూపు పాదయాత్ర సమయంలో గిరిజన రైతుల బాధలు చూసి పథకం రూపకల్పనకు శ్రీకారం చుట్టిన నాటి సిఎల్పీ నేత,నేటి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కులు పత్రాలు పొందిన గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధి, జీవన ప్రమాణాలు పెంచడానికి ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం జీవో విడుదల ఈ పథకానికి 12,600 కోట్ల రూపాయల కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఈనెల 18లో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కు పత్రాలు పొంది ఉన్న 2.10 లక్షల మంది రైతులకు ఐదు సంవత్సరాలలో ఆరు లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ ద్వారా సాగునీరు అందించే విధంగా పథకం రూపకల్పన చేసిన ప్రభుత్వం



## పుట్టపాక టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా - బొల్లెపల్లి భగవంతయ్య ఏకగ్రీవ ఎన్నిక

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలి-అవ్వాలి సుబ్బారావు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అవ్వాలి సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీ గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రాపోలు నర్సింహ, మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య విచ్చేసి నూతన కమిటీని వేయడం జరిగింది.గ్రామ శాఖ అధ్యక్షులుగా బొల్లేపల్లి భగవంతయ్య,ఉపాధ్యక్షులు అనుముల చెన్నయ్య,ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఐటి పాముల వెంకటేశం,గోలి వెంకటేశం, తునగల హనుమంతరావు, పానుగంటి నరసింహారావు, అప్పిడి మల్లారెడ్డి,కోశాధికారి దేవరపల్లి జనార్ధన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అవ్వాలి సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అడ్ హాక్ కమిటీ మెంబర్ శ్రీపతి రామ్ రెడ్డి,కొలను వేణుగోపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుందారపు యాదయ్య, టిడిపి కార్యకర్తలు ఈదుల ముత్యాలు,వై. శ్రీనివాస్,జి.రామలింగం,జి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిర్మాణం కోసం రోడెక్కిన ఎక్కిన పలు గ్రామస్తులు

**D-59 సబ్ కెనాల్ నుండి రాచాలపల్లి వరకు బీడీ రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలి**

**బీజేపీ సీనియర్ నాయకులు బొల్గం నరేందర్ గౌడ్**



కల్వకుర్తి ఊర్కొండ మే 17 వార్త మిర్రర్ ప్రతినిధి:– ప్రజా రవాణా రద్దీగా సాగే ఈ రోడ్డు ను నిర్లక్ష్య వైఖరితో నేటికీ పట్టించుకోని ప్రభుత్వం ప్రభుత్వ యంత్రంగాఈ రోజు మాధారం గ్రామం నుండి రాచలపల్లి గ్రామానికి సంబంధించిన 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం కొరకై నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటు చేసిన బీజేపీ సీనియర్ నాయకులు బొల్గం నరేందర్ గౌడ్ మాధారం మరియు గుడిగానిపల్లి గ్రామం, పరిసర ప్రాంత ప్రజలకు ఊర్కొండ మండల ప్రాంతానికి నిత్యం రద్దీగా కొనసాగే ఈ రోడ్డు ను తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 11సంవత్సరాలు అయిన మన మండలం నూతనంగా ఏర్పడి 9 సంవత్సరాలు అయినప్పటికీ గ్రామాలోని ప్రజలు మండలంలోని పలు కార్యాలయాలకు వెళ్లి రహదారిగా ఉన్న రోడ్డుకు ఇబ్బంది కరంగా ఉన్నందున బస్ స్వాకర్యం మరియు ఎలాంటి రహణ సౌకర్యం ప్రజలకు లేకుండా పోయింది. ఈ 3 కిలోమీటర్ల రోడ్డు పనులను గతంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 ఏళ్లు ఎంఎల్ఏ గా మరియు రాష్ట్ర మంత్రివర్గంలో పని చేసిన నాయకుడు ఉన్నపటికీ అప్పుడు నిర్మాణానికి నోచుకోలేదు మరి ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎం పేషీలో పిర్యాదు చేయగా కూడా ప్రజా ప్రభుత్వం అనిచెప్పుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఈ లింక్ రోడ్డుగా ఉన్న 3 కిలో మీటర్ల బీటీ రోడ్డు నీ పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు అని నరేందర్ గౌడ్ తెలిపారు.ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే దిగి వచ్చి మాకు ఈ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలి అని మేము ఈ దీక్ష శిబిరం నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదారం రాచాలపల్లి గుడిగానిపల్లి గ్రామాల ప్రజలు రైతులు నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# కల్వకుర్తికి ఏం చేశారో రేవంత్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలి

**కల్వకుర్తికి ఇంజనీర్,మెడికల్ కాలేజీలు మంజూరు చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్**



కల్వకుర్తి మే 16 వార్త మిర్రర్ ప్రతినిధి:– నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 19న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలంతో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అన్నారు.ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు వచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారు.జన్మనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కొడంగల్ తో పాటు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలి అన్నారు.కొడంగల్ తో పాటు కల్వకుర్తి ప్రాంతాన్ని కూడా ఒక మెడికల్ కాలేజ్, ఒక ఇంజనీరింగ్ కాలేజీ ని కూడా మంజూరు చేయాలి ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేసుకున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును పెట్టాలన్న అన్నారు.జన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా,మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహిద్,కల్వకుర్తి సర్పంచుల సంఘం అధ్యక్షులు జంగయ్య, బన్నీ శ్రీధర్ మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతనే కార్మికుల సమస్యలకు పరిష్కారానికి కమిషనర్

## వినతిపత్రం ఇచ్చిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పడిగెల ప్రదీప్



(వార్త మిర్రర్ ప్రతినిధి మే 17 ):భువనగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు,ఎన్ ఎమ్ ఆర్ కార్మికుల ఇబ్బందులు యొక్క సమస్యల పై మున్సిపల్ కమిషనర్ శ్రీ రామలింగం పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి కమిషనర్ ఛాంబర్ లో కార్మికులు పడుతున్న ఇబ్బందులు మరియు సమస్యలను ఒక్కొక్కటిగా కమీషనర్ కి వివరించడం జరిగిందిమున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులకు, ఎన్ఎంఆర్ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోనే జీతాలు ఇప్పించాలిమున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు కొందరు పారిశుధ్య వాహనాలకు డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారికి కామాటి కార్మికుని జీవితమే ఇవ్వడం జరుగుతుంది. వారికి డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న వారికి డ్రైవర్ జీతం ఇప్పించాలిప్రతి మూడు నెలలకు ఒక్కసారి పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె సానిటేషన్ మరియు ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి బట్టలు తవాలను ఇప్పించాలిగత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సబ్బులు, కొబ్బరినూనె సానిటేషన్ మరియు బట్టలు తవలలు వెంటనే ఇప్పించాలిచెత్త సేకరణ చేసే ఆటోల సంబంధించి కోలమానం చేసే ప్రక్రియ కార్మికులపై భారం మోపకుండా కోలమానం (కాంట) మున్సిపల్ నుండే చేయించాలిమున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులకు అందరికీ ఉద్యోగ ఆరోగ్య భద్రతను కల్పించాలిమున్సిపల్ పారిశుద్ధ కార్మికుల అందరికీ ఐడెంటి కార్డులను ఇప్పించాలిఎన్ ఎం ఆర్ మరియు పారిశుద్ధ కార్మికులకు సెలవు దినం ప్రకటించాలి కార్మికుల యొక్క హక్కులను కాలర్ వస్తే కార్మికుల పక్షాన ఉద్యమిస్తాము అని తెలుపడం జరిగిందిపైన తెలిపిన సమస్యలన్నీ కమిషనర్ స్థానుకూలంగా స్పందించి రానున్న పది రోజులలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఎ నెంబర్ కార్మికులకు మార్చి నెలలకు సంబంధించి జీతం వచ్చే విధంగా మరియు సభ్యులు కొబ్బరినూనె బట్టలు ఇప్పిస్తానని మరియు కార్మికులకు అందరికీ ఐడెంటి కార్డులను వెంటనే అందించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలపడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల బాలరాజ్ దాసరి మధు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉమేష్ సురేష్ రాజేష్ నరేందర్ శ్రీధర్ శివకుమార్ లింగం నరసింహ మల్లికార్జున్ సుధాకర్ శర్మాజీ హేమంత్ రేణుక నిర్మల బుజ్జి చంద్రకళ తదితరులు పాల్గొనడం జరిగింది

# మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలి

**దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్**



మిర్యాలగూడ , మే 17:– (వార్త మిర్రర్) నిడమానూరు మండలం బొకమంతలపాడు గ్రామానికి చెందిన ధర్మవరపు మల్లేశ్వరీ కుటుంబానికి న్యాయం చేయాలని దళిగ్తసంఘాల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడుతూ తక్షణమే మల్లేశ్వరి కేసులో నలుగురు నారెడ్డి ధనపాల్రెడ్డి, ఎడవెల్లి నరేందర్రెడ్డి, కుక్కల మనిష, పొనసాని కావ్యలను తక్షణమే అరెస్టు చేయాలి, మల్లేశ్వరి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం అందించాలి, మల్లిశ్వరి కుటుంబానికి మూడెకరాల భూమి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఒక ఇల్లు ప్రభుత్వం ఇవ్వాలి, నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కు జైవీర్ రెడ్డి, బాధితులను పరామర్శించాలి కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాలను ఆమోదించారు. వెంటనే పరిష్కరించని యెడల దళిత సంఘాల అఖిలపక్షం ఆధ్వర్యంలో మల్లేశ్వర కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు భారీ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తీర్మానం చేశారు. రౌండ్ సమావేశంలో బిఎల్ఎఫ్ నాయకులు వస్కుల మట్టయ్య, మాల మహానాడు నాయకులు తాళ్లపల్లి రవి, డిఎస్పి నాయకులు తలారి రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ కొండల్, కెవిపిఎస్ నాయకులు ఆర్.పరశురాములు బిఎస్పీ నాయకులు పుట్టల దినేష్, తరి ఎల్లయ్య, కోడిరెక్క మల్లయ్య, పోతుగంటి కాశి, ఎస్కె.గాలిబ్, బొప్పని నాగేష్, జిల్లా రమేష్, మల్లేశ్వరి, తమ్ముడు ధర్మారపు శివకుమార్, పుట్టల నరేష్, కూరపాటి కోటేష్, దుబాస్ కొండల్ పాల్గొన్నారు



## మున్సిపల్ కమిషనర్ను సస్పెండ్ చేయాలని బిజెపి ధర్నా

మిర్యాలగూడ, మే 17:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో సమస్యలు పరిష్కరించనీ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ బిజెపి నాయకులు రెండో రోజు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పరిశోధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో విపరీత అవినీతికి పాల్పడుతున్నాడని, పట్టణాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీకి వెళ్ళితే అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిన్న కార్యాలయ భవనం ముందు ధర్నా చేయగా ఈ రోజు కార్యాలయంలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుని కార్యాలయ ప్రధాన గేటు మూసి వేయడంతో గేట్ ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, ఒన్ టౌన్ బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు బంటు గిరి, కంగరీ వెంకటరమణ, మూల రాజిరెడ్డి, సీతారాంరెడ్డి, పి.వెంకటరమణ, జానకిరామ్రెడ్డి, బంటు యాదగిరి, మండల సోములు, నాగరాజు, రవి, రమేశ్, అశోక్, శ్రీను పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలి

**::: కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

మిర్యాలగూడ, మే 17:–( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని కోరుతూ డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆమె చాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవనం కొరకు కోర్టు ఎదురుగా ఉన్న మెలోడీ భవనం స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చలపతిరావు ఉన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ:

కల్వకుర్తి మే 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం,మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మరియు ఆర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ఆ గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రాజావర్ధన్ రెడ్డి, వెంకటయ్య, బ్రహ్మం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,జంగయ్య గుప్తా,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి మధు



మిర్యాలగూడ , మే 17:- (వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ (పూర్వం నంది) ఫిలిం అవార్డ్స్- 2025 కమిటీలో జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి సీనియర్ జర్నలిస్టు వాకిటి మధును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా పని చేసి రిటైర్డు అయిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా కూడ ఉన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో 1979వరకు ఈనాడు దినపత్రిక విలేకరిగా పని చేసి హైదరాబాద్ ఎడిషన్ లో రిపోర్టర్, సబ్ ఎడిటర్ గా పని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా చేరారు. ఉద్యోగ విరమణ అనంతరం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు. అవార్డు జ్యూరీ సభ్యులుగా మధు ఎంపిక పట్ల సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, రంగా శ్రీనివాస్ పలువురు హర్షం ప్రకటించారు.



## ఈ నెల 19న సుందరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి లిసిపీఎం నేత మల్లేశ్

మిర్యాలగూడ , మే 17:-( వార్త మిర్రర్) ఈనెల 19న మిర్యాలగూడలో జరిగే సుందరయ్య 40వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహిస్తున్నారు. స్థానిక సిపిఎం ఆఫీస్ నుండి ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు అనంతరం సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవినాయక్, అయూబ్, బొచ్చు కోటిరెడ్డి, లక్ష్మి నారాయణ, బిక్షాలు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ గా ఎంపికైన కుమ్మరిపెల్లి ప్రధానోపాధ్యాయులు

### అభినందించిన జిల్లా విద్యాశాఖాధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 17

తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు బోధన పరమైన శిక్షణ అందించడం మరియు కరదీపికల రూపకల్పన కోసం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సబ్జెక్టు వారీగా రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ లను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ అందించడం జరిగింది. అదే విధంగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాల పరిశీలనకు గాను అభయ్ రాజ్ ను నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు రాష్ట్ర స్థాయి పరిశీలకులుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి రాము అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు కొక్కు రాజేష్, చిప్ప సత్యనారాయణ, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి తదితరులు అభయ్ రాజ్ ను అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలం

### మాజీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

### అసంపూర్తి అభివృద్ధి పనులు, ప్రజలపై పెనుభారం







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 17

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి మీద ఉన్న ధ్యాస ప్రజా సమస్యలపై లేదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని సుడిగాలి పర్యటన చేయడం జరిగింది.వ్యవసాయ మార్కెట్ లో అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన వడ్లపై అధికారులు స్పందించకపోవడం రైతులను అవమానించే చర్యగా అభివర్ణించారు. రైతులను మోసం చేస్తూ అందాల భామల పోటీలు నిర్వహించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. సర్వీస్ రోడ్డు అండర్ గ్రౌండ్ నిర్మాణ పనులు పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేలు, ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు.. మునుగోడు నియోజకవర్గం లో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటాయించడం నిధులే తప్ప ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ నుండి నిధులు తీసుకురాలేదని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చౌటుప్పల్ లో 100 పడకల ఆసుపత్రి తీసుకొచ్చామని తెలియజేశారు.నాగులకుంట పనులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు.చౌటుప్పల్‌లో తిరిగి డ్రమ్ములు %-% నీటి సమస్యలు అదే పాత కథ ఇప్పటికీ వర్షపు నీరు బయటకు పోయే సదుపాయాలు లేవని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి ధ్వంసమైందని పేర్కొన్నారు.సర్వీస్ రోడ్డులో పడిన వ్యాపారులు %-% ఆదుకునే నేతలెవరూ లేరు.సర్వీస్ రోడ్డు పనులు ఆపివేయడంతో రోడ్డుపక్కన ఉన్న చిన్నచిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, షాపులు దుమ్ముతో నిండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న నియంత పాలనరాష్ట్రంలో ముఖ్యమంత్రి నియంతలా, స్థానికంగా తుగ్లక్ లా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని,పోలీస్ శాఖలు సైతం పార్టీ అధికారాలకు లోబడి వ్యవహరిస్తున్నాయంటూ తీవ్ర విమర్శలు చేశారు.బి ఆర్ యస్ కార్యకర్తలపై అక్రమ కేసులు- గళం ఎత్తితే జైలేనా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజల పక్షాన పోరాడుతుంటే వారిపై తప్పుడు కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్న పాలకులు ప్రజాస్వామ్యాన్ని పిండేస్తున్నారని ఆరోపించారు...అసంపూర్ణ రోడ్లు, ధ్వంసమైన డ్రైనేజీలు - అధికారాల నిర్లక్ష్యానికి నిదర్శనాలుచౌటుప్పల్ మున్సిపాలిటీలో వాడి వాడి లోపాలు, నిలిచిపోయిన పనులు ప్రజల జీవితాలను నరకంగా మార్చాయని విమర్శలు వెల్లువెత్తాయి.కార్యకర్తలకు భరోసా -ఏవైనా కష్టాలు వస్తే, నేనున్నా కార్యకర్తలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా నేనున్నా. మీరు భయపడాల్సిన అవసరం లేదు. ప్రజల పక్షాన నిలబడతా. మీరు ఒంటరే అని ఎప్పుడూ అనుకోకండి" అంటూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు ధైర్యం, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కంటి నిరంజన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు తూర్పునూరి నరసింహ గౌడ్ సుర్కంటి రాంరెడ్డి, ఉడుగు మల్లేష్ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తూర్పునూరి మల్లేష్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ విజయ్ కుమార్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## వైటీపీఎస్ బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని అక్రమా వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలి



మిర్యాలగూడ (దామరచర్ల)మే 17 :-( వార్త మిర్రర్) యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపడతామంటూ కాంట్రాక్టర్ అవతారమెత్తిన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు అక్రమాలకు పాల్పడ్డారని,కోట్ల రూపాయలు నొక్కేశారని, వాటిపై అధికారులకు ఫిర్యాదు చేసినందుకు నన్ను చంపేస్తామంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించాలంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రూపావత్ శివ శనివారం వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇల్లు, భూములు కోల్పోయిన 180మంది నిర్వాసిత రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద శాంతినగర్ సమీపంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. వాటి నిర్మాణం జరుపుతానంటూ కపూరతండాకు చెందిన మాజీ సర్పంచ్ భర్త రూపావత్ ఈశ్వర్, అతని కుమారుడు విజయ్ లు కాంట్రాక్టర్లుగా మారి లబ్ధిదారుల నుండి 5,400 రూపాయల చొప్పున 180మంది నుండి వసూలు చేశారని, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లులతో పాటు వాటిని చెల్లిస్తామంటూ బాండ్ పేపర్లు కూడా రాసిచ్చారన్నాడు. ఇంటి నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడిచినా పూర్తిస్థాయి ఐదు లక్షల బిల్లులు చెల్లించకపోగా, జీఎస్టీ కట్ అయిందంటూ ఒక్కో లబ్ధిదారు నుండి లక్ష నుండి లక్ష ఇరవై ఐదు వేలు నొక్కేశాడని ఆరోపించాడు. ఇలా 180 మంది లబ్ధిదారుల నుండి కోట్ల రూపాయలు అక్రమంగా వెనకేసుకున్నాడని, ఈ విషయంపై గ్రామస్తులతో కలిసి అనేక పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసిన నాయకుల అండదండలతో అక్రమాలు బయటికి రాకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల కలెక్టర్, సబ్ కలెక్టర్ లకు తిరిగి ఫిర్యాదు చేయడంతో తనను బెదిరించడంతోపాటు, రాత్రి ఇంటికి వచ్చే సమయంలో లారీతో గుద్దించి చంపేస్తామంటూ తీవ్రంగా హెచ్చరిస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడి ఊర్లోకి వెళ్లాలంటేనే భయంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు వారి నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.



## నిరుపేద మహిళ వివాహానికి పుస్తె మెట్టెలు, వంట సామాగ్రి బహుకరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 17జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సందెల విక్రమ్ ఆధ్వర్యంలో మైతాపూర్ గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ వివాహం అని తెలుసుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు మరియు వంట సామాగ్రి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ కి సహకరించిన స్పాన్సర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.



## వేములపల్లి తహసిల్దార్ గా హేమలత

మిర్యాలగూడ (వేములపల్లి), మే 17 :- (వార్త మిర్రర్)

వేములపల్లి మండల నూతన తహసీల్దార్, జాయింట్ సబ్ రిజిస్టర్ గా బహునుతల హేమలత శనివారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హేమలత బదిలీ పై వేముల పల్లి తహసీల్దార్ గా వచ్చారు. ప్రస్తుతం తహసీల్దార్ గా విధులు నిర్వహించిన పుష్పలత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ హేమలత మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసి రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.





## సర్పంచి పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### - సచివాలయంలో అధికారులకు వినతి పత్రం అందించిన-సుర్వి యాదయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిఎస్ రామకృష్ణారావు ఓ ఎస్ డి విద్యాసాగర్ రావు లను తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య సచివాలయంలో కలిసి ఎంతోమంది సర్పంచులు అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అనేకమంది సర్పంచులు ఆర్థికంగా చిన్నాభిన్నమవుతున్నారు కావున ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించి గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రభుత్వం చేపట్టాలని కోరడం జరిగింది



## జీవన విధానం మార్పుతో అదుపులో రక్త పోటు
## కేకే డిస్పెన్సరి మెడికల్ సూపరింటెండెంట్ కే నాగేశ్వరరావు

మందమర్రి మే 17: వార్త మిర్రర్ ప్రతినిధి

జీవన విధానం, ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకురావడంతో రక్తపోటు, చక్కర వ్యాధులను అదుపులో ఉంచవచ్చునని కేకే డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ కే నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ప్రపంచ రక్తపోటు నివారణ దినోత్సవం సందర్భంగా ఏరియాలోని కేకే డిస్పెన్సరిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సుమారు 450 మందికి రక్తపోటు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ, రక్తపోటు నిశ్శబ్ద హంతకురాలని, సింగరేణిలో పనిచేస్తున్న 9000 పైబడిన ఉద్యోగులు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని తెలిపారు. రక్తపోటు గుండె, కిడ్నీ, మెదడు, కంటి సమస్యలకు కారణమవుతుందని వివరించారు. ఆహారపు అలవాట్లలో ఉప్పును తగ్గించుకోవాలని, ప్రశాంత జీవనానికి కొనసాగించాలని సూచించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు సింగరేణి ఆరోగ్యశాఖ స్క్రీనింగ్ క్యాంప్లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కార్మిక లోకం తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జివిటిసి మేనేజర్ గుండేటి శంకర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, జివిటిసి శిక్షణ అధికారి అశోక్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## బోర్ వెల్ పనులు ప్రారంభం

మందమర్రి మే 17: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని మారుతి నగర్ లో శనివారం నూతన బోర్ వెల్ పనులను కాంగ్రెస్ నేత, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, మారుతి నగర్ లో నీటి ఎద్దడిని నివారించాలని కోరిన వెంటనే చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు నూతన బోర్ వెల్ కు నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాగుల దుర్గయ్య, ఉదయ్ రాజ్, సత్తయ్య, సులోచన, శ్యామల లు పాల్గొన్నారు.

## మదర్ డైరీ మూత పడాలని చూస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు
## - మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...నల్గొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల సహాయక సహకార యూనియన్ హయాత్నగర్ (మదర్ డైరీ ) గత 30 సంవత్సరాల క్రితం 40 వేల మంది పాడి రైతులు 500 మంది ఉద్యోగస్తుల ద్వారా ఏర్పడిన ఈ సంస్థ సుమారు లక్ష లీటర్లు సేకరించి రైతులకు మంచి ధర చెల్లించే సంస్థ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం ఆనాడు లీ. 4/రూ ప్రోత్సాహకం ఇచ్చి రతులను ఆదుకుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మన రాష్ట్రంలోని దేవాలయాలలో గత 30 సంవత్సరాలుగా సప్లయ్ చేస్తున్న నెయ్యి నీ ఈ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ఆర్డర్ జారీ చేయడం సిగ్గుచేటు అని మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. మన జిల్లాలో విక్రయిస్తున్న 12 వేల లీటర్ల పాలను విజయ డైరీ గుంజుకున్నది, చెరువు గట్టు,వేములకొండ, దేవస్థానంలో నెయ్యిని నిలిపివేయడం జరిగినది, యాదాద్రి దేవస్థానం మాత్రం తాత్కాలికంగా ఆర్డర్ లేకుండా కొనసాగిస్తున్నారు మరియు మదర్, విజయ ద్వారా సప్లయ్ చేస్తున్న పాల ప్యాకెట్లను నిలిపి వేయాలని నోటీసులు జారీ చేయడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. కనీసం ప్రభుత్వం పాడి రైతుల ను ఆదుకునేది పక్కన పెట్టి మదర్ డైరీ నీ మూత పెట్టాలని చూస్తున్నది అని అన్నారు. డైరీ ఎన్నికలో ప్రగల్భాలు పలికిన మంత్రి, ఎమ్మెల్యేలు నిమ్మకు నీరెత్తినట్లు కూడా లేకపోవడం సిగ్గుచేటు అని, అధికార పార్టీ ఛైర్మెన్ ఉండి ఇంత జరుగుతున్న ఏం చేస్తున్నాడు అని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీని వెనకాల విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఉన్నాడని అనుమానం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎలాగే కొనసాగిస్తే ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని రచ్చ లక్ష్మీనరసింహా రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## జయహెూ ఆపరేషన్ సింధూర్.. ట్యాంక్ బండ్ తిరంగా ర్యాలీకి తార్నాక డివిజన్ నుంచి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 17....ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని, మన సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్బండ్ రోడ్డులోఆదివారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు తార్నాక బిజెపి డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది.డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోచయ్య యాదవ్, ఆకుల శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, ప్రకాష్ గౌడ్, ఘర్షమోహన్, కరుణాకర్, సుబ్బారావు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయ యాత్ర

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శనివారం రోజు మాదాపూర్ డివిజన్ పరిధిలో కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు.భారత సైన్యానికి మద్దతుగా తెలుగు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని వ్యక్త పరిచేలా,బీజేపీ మరియు ఇతర పార్టీ నేతలు కలిసి పాల్గొనే ఈ తిరంగ యాత్ర మాదాపూర్ న్యాక్ గ్రౌండ్స్ గేట్ వద్దనుంచి జాతీయ జెండాలు చేతపట్టి ఈ విజయోస్తవ యాత్ర దేశ భక్తి నినాదాల హెూరుతో భారత సైనికులకు మద్దతుగా మెటల్ చార్మినార్ వరకు నిర్వహి%శీ%చారు.అనంతరం ర్యాలీ లో పాల్గొన్న వారందరు ట్యాంక్ బండ్ చేరుకొని ఈ యాత్ర ని ముగించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ఈ ర్యాలీ, జాతీయతా స్ఫూర్తిని బలపరిచే కార్యక్రమంగా నిలవనుందని రాధాకృష్ణ యాదవ్ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ దేశ స్ఫూర్తిని మనలో కలిగించే ఈ తిరంగ యాత్ర తన అధ్యక్షతన నిర్వహించి దేశం పట్ల తనకున్న ప్రేమ ను భక్తి ని చాటుకునే అవకాశం దొరకడం అదృష్టం గా భావిస్తునని తెలిపాడు. ఈ కార్యక్రమం లో వేణుగోపాల్ రెడ్డి ,శివ యాదవ్ ,ఆనంద్ ,సుమన్ నాయక్ ,శీను నాయక్ ,కృష్ణ గౌడ్ ,వి నర సింహ యాదవ్, కురుమయ్య ,పవన్, బాలు నాయక్ ,జయదేవ్ తివారి, నరేష్ రెడ్డి, జగన్ యాదవ్, సూర్యవంశం ,లింగస్వామి ,మల్లీ యాదవ్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.






## చౌకధరల దుకాణదారుల ఎంపిక రాత పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
## - సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ , మే 17:- మిర్యాలగూడ డివిజన్ పరిధిలోనీ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద 30ప్రభుత్వ చౌక ధర దుకాణల డీలర్ల ఖాళీలకు ఈ నెల 18న స్థానిక కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాత పరీక్షలకు గాను ఏర్పాట్లు పూర్తి చేశామని నల్లగోండ జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఒక ప్రకటనలో తెలిపారు రు. 30 దుకాణాలకు మొత్తం 336 మంది అర్హులు దరఖాస్తు చేసుకోగా వారికి వ్రాత పరీక్ష నిర్వహిస్తున్నామని అమిత్ తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రానికి అర గంట ముందు రావాలని కోరారు. రాత పరీక్షకు 80 మార్కుల లఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నాపత్రం ఉంటుందని, ఇందులో కనీస మార్కులు 32 సాధించిన వారికి 20 మార్కుల మౌఖిక పరీక్ష ఉంటుందనీ తెలిపారు. పరీక్షలు కేంద్రాలను పర్యవేక్షిస్థామన్నారు.



## ట్యాంకుబండ్‌పై తిరంగ్ ర్యాలీలో పాల్గొన్న మీర్పేట్ బీజేపీ నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 17: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ట్యాంకుబండ్ వద్ద తిరంగ్ ర్యాలీలి లో పాల్గొన్న లిమీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ మాజీ కార్పొరేటర్ ఏ బీమ్ రాజ్ , రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బి రమాదేవి జిల్లా స్పోక్ పర్సన్ లత శ్రీ బీజేవైఎం నాయకులు మనీష్ బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది బిక్షపతి చారి మాట్లాడుతూఎవరిపై ఆధారపడకుండా, సరిహద్దులు దాటకుండా, పాకిస్తాన్ తీవ్రవాదులను, స్థావరాలను అంతమొందించే శక్తిని సాధించిన భారత్... పాకిస్తాన్ కు, ఉగ్రవాదులకు, దేశానికి ఆపరేషన్ సిందూర్ ద్వారా గుణపాఠం చెప్పిన లిభారత త్రివిధ దళాలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి సంఘీభావంగా మన హైదరాబాద్ లో తిరంగా యాత్ర. భారత సైన్యం పాకిస్తాన్ గుండెపైన దాడి చేసింది .విజయ పతాకం ఎగరేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి, తెలంగాణ బిజెపి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా లితిరంగా యాత్రలిలో పాల్గొనడం జరిగింది.

# 200 కోట్లతో జడ్చర్ల ప్లాంట్ విస్తరణ

## ఈటో ఎండీ పవన్ చావలి



హైదరాబాద్, మే 9: రాష్ట్రానికి చెందిన విద్యుత్ ఆటోల తయారీ సంస్థ 'ఈటో' టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. దేశీయంగా ఈ ఆటోలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఏడాది 10 వేల యూనిట్ల వాహనాలను విక్రయించాలని లక్ష్యం గా పెట్టుకున్నది. ఇందుకోసం జడ్చర్ల వద్ద ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెండింతలు పెంచడానికి రూ.200 కోట్ల మేర పెట్టుబడి పెట్టనున్నట్టు ఈటో మేనేజింగ్ డైరెక్టర్ పవన్ చావలి తెలిపారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 1,500 యూనిట్ల ఆటోలను విక్రయించిన సంస్థ..వీటిలో హైదరాబాద్ రోడ్లపైన 300 వరకు వాహనాలు దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం ఈ యూనిట్‌లో నెలకు 300 నుంచి 400 వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయి.

### మరో రెండు వాహనాలు

వచ్చే ఏడాదిలోగా మరో రెండు వాహనాలను విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంట్లో ఏడు సీట్ల కెపాసిటీ కలిగిన ఈ-ఆటోతోపాటు మినీ బస్సు కూడా ఉన్నది. ప్రస్తుతం సంస్థ రూ.3.5 లక్షలు మొదలుకొని రూ.4 లక్షల లోపు ధర కలిగిన ఆటోలను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, మహిళా సాధికారిత లక్ష్యంగా సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నది. మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన ధ్యేయంగా హైదరాబాద్‌లో 200 మందికి పైగా మహిళలకు ఈ-ఆటోలు నడపడంపై ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. త్వరలో వీరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది హైదరాబాద్‌లో ఈ ఆటోలు నడపనున్నారు. ఇప్పటికే ఇలాంటి కార్యక్రమంగా గుజరాత్‌లో చేపట్టింది.

### తెలంగాణ ఈవీ పాలసీ భేష్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈవీ పాలసీ భేషుగ్గావున్నదని పవన్ వెల్లడించారు. ఇప్పటికే ఇక్కడ దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ యూనిట్లను నెలకొల్పుతున్నాయని, ముఖ్యంగా ప్రత్యేక క్లస్టర్‌లో వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు.

# దివాళా ప్రక్రియలో గో ఎయిర్.. స్లాట్స్‌పై టాటా.. ఇండిగో ఫోకస్!

నిధుల కొరతతో స్వచ్ఛంద దివాళా పరిష్కార ప్రక్రియ పిటిషన్ దాఖలు చేసిన ఎయిర్ లైన్స్ 'గోఫస్ట్' ఆస్తులు, లీజ్ హక్కులను సొంతం చేసుకునేందుకు టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్ లైన్స్ సంప్రదింపులు జరుపుతున్నాయి. దివాళా పరిష్కార ప్రక్రియ కోసం పిటిషన్ వేసినందున టికెట్ల విక్రయాలు నిలిపేయాలని గోఫస్ట్ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించేందుకు గో ఎయిర్, ఎయిర్ ఇండియా ప్రతినిధులు అందుబాటులోకి రాలేదు. ఇండిగో అధికార ప్రతినిధి కూడా ఊహాగానాలపై స్పందించబోమని స్పష్టం చేశారు. గో ఎయిర్ లైన్స్ లెజర్స్‌తో టాటా గ్రూప్, ఇండిగో యాజమాన్యాలు వేర్వేరుగా సంప్రదింపులు జరుపుతున్నాయని. గోఫస్ట్ విమానయాన సంస్థకు న్యూఢిల్లీ, ముంబైతోపాటు వివిధ ఎయిర్ పోర్ట్ ఆపరేటర్ల వద్ద గల ల్యాండింగ్, పార్కింగ్ స్లాట్స్ కోసం ఈ రెండు సంస్థల ప్రతినిధులు సంప్రదిస్తున్నట్లు తెలిసింది. గో ఎయిర్ లైన్స్ లెజర్స్ తమ 36 విమానాలను తిరిగి స్వాధీనం చేయాలని డీజీసీఏ వద్ద ఫైలింగ్ చేయనున్నాయి. వివిధ విమానాశ్రయాల్లో గోఫస్ట్ స్లాట్లను సొంతం చేసుకోవడానికి టాటా ఎయిర్‌ఇండియాతోపాటు న్యూ ఎయిర్ లైన్స్ ఆకాశ ఎయిర్ కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. గోఫస్ట్ విమానయాన సంస్థ రుణాల పునర్వ్యవస్థీకరణకు యత్నం, సర్వీసుల పునరుద్ధరణ సంక్లిష్టంగా మారాయన్న అభిప్రాయాల నేపథ్యంలో టికెట్ల విక్రయాలు నిలిపేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించింది. గో ఎయిర్ విమానాల నిర్వహణకు ఆపరేటింగ్ లైసెన్స్ కొనసాగిస్తుందా.. లేదా? అన్న సంగతి రెండు వారాల్లో తేలనున్నది. గో ఎయిర్ సంస్థకు స్కై హై ఎక్స్ సీవీ లీజింగ్, ఏసీసీ ఎయిర్ క్రాఫ్ట్ లీజింగ్ ఐర్లాండ్, ఎస్ఎంబీసీ ఏవియేషన్ క్యాపిటల్ సంస్థలు ప్రధాన లీజుదారులుగా ఉన్నారు. 2005లో నుస్లీ వాడియా.. గో ఎయిర్ విమానయాన సంస్థను స్థాపించారు. తమ సంస్థ విమానాల్లో వాడుతున్న ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్లు ఊహించిన దానికన్నా వేగంగా దెబ్బ తింటున్నాయని, ముందస్తుగానే మూలన పడుతున్నాయని గో ఎయిర్ తెలిపింది. 2016 నుంచి గత ఫిబ్రవరి వరకు 500కి పైగా ప్రాట్ జీటీఎఫ్ ఇంజిన్లు రీప్లేస్ చేయాల్సి




ఉందన్నారు. ఇంజిన్లు అందుబాటులో లేక విమాన సర్వీసులు నిలిపేయడంతో రూ. 10,800 కోట్ల నష్టాల్లో కూరుకున్నది. విడి భాగాల సరఫరాలో అంతరాయం, నూతన వాణిజ్య జెట్ లైనర్ విమానాల కొరతతో మరోసారి గో ఎయిర్ కష్టాలు వెలుగు చూశాయి. గతేడాది కేంద్రం నుంచి ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్న టాటా.. మహారాజకు పూర్వ వైభవం తేవడానికి, విమాన సర్వీసులు పెంచడానికి చర్యలు చేపడుతున్నది. ఇటీవలే ఎయిర్ బస్, బోయింగ్ సంస్థలతో 470 విమానాల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నది. బడ్జెట్ ఆపరేటర్ ఇండిగో మార్చిలో దేశీయంగా 73 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. దేశీయ విమానయాన మార్కెట్లో ఇండిగో దాదాపు 60 శాతం వాటా కలిగి ఉంది.